పేదవాడికి ఇల్లు ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - మామిడికుదురు : ప్రతీ పేదవాడికి ఇళ్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పి గన్నవరం ఏంఎల్ఏ కొండేటి చిట్టిబాబు అన్నారు. ఆదివారం నగరం పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్య కుమార్ నివాసం వద్ద విలేకరుల సమావేశంలో ఏంఎల్ఏ కొండేటి మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భయ్య చినబాబు, యడ్ల కిరణ్ బాబు, నెల్లి దుర్గా ప్రసాద్, జాలెం కృష్ణారావు, జోగి రామకృష్ణ, చిక్కం బుజ్జి, కుసుమ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరసకు నఖ చిత్ర కళాసౌరి బిరుదు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : కొవ్వూరు మండలం చిడిపి గ్రామానికి చెందిన ప్రముఖ నఖ చిత్ర కళాకారులు రవి పరస పొందిన బిరుదులు జాబితాలోకి నఖ చిత్ర కళా శౌరి అనే బిరుదును, 491 వ సప్పా ఎక్సలెన్సీ జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భం గా రవి మాట్లాడుతూ నఖ చిత్ర కళారంగానికి.. ఊపిరి పోస్తున్న కళాభిమానులకు ధన్యవాదములు తెలిపారు. తల్లి శకుంతల, తండ్రి పరస సత్యనారాయణ రావుకు ఎంతో రుణపడి వుంటానన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండలి బుద్ద ప్రసాద్, తుమ్మిడి బ్రదర్స్, సప్పా దుర్గా ప్రసాద్ తదితరులకు, తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

నేత్ర శిబిరం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : మానవత మండల శాఖ ఆధ్వర్యంలో రాజమండ్రి గౌతమి నేత్రాలయం నేతృత్వంలో సొలస సత్యనారాయణ, దమయంతి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నేత్రదాన శిబిరం నిర్వహించారు.సంస్థ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని మానవత సంస్థ గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్ధన్, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 73 మంది తమ కార్నియాలను దానం చేసేందుకు ముందుకొచ్చారని ఆయన వెల్లడించారు. బ్రతి కుండగా ఈ ప్రపంచం లోని అందాలను చూసిన మన నేత్రాలు చనిపోయాక కూడా ఈ లోకాన్ని చూడాలంటే మనం చేసే నేత్రదానం ద్వారా మాత్రమే సాధ్య పడుతుందని అన్నారు. కార్యదర్శి సాయన సుబ్బారావు, ఉపాధ్యక్షులు అంకెం సురేష్, గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్ధన్ , రీజనల్ చైర్మన్ వాసిబోయిన చంద్రయ్య, మండల ట్రెజరర్ చెరుకు ఆంజనేయులు, మండల జాయింట్ సెక్రటరీ పెమ్మాడి దుర్గాప్రసాద్ , మండల ఈసీ మెంబర్స్ ఇంజరపు వెంకటకృష్ణ సత్యనారాయణ, సనపల రాజశేఖర్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు. గౌతమి నేత్రాలయం వైద్యులు మాట్లాడుతూ మనిషి మరణించిన తరువాత కుటుంబ సభ్యులు సమాచారం ఇస్తే కార్నియాలు సేకరిస్తామని తెలిపారు.

ట్రస్ట్ ఆఫ్ బొండా సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర - కరప : ట్రస్ట్ ఆఫ్ బొండా వార్షిక సమావేశం ఆదివారం శ్రీనివాస నర్సింగ్ హోంలో ఘనంగా జరిగింది. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు లైన్ డాక్టర్ బొండా వెంకన్న రావు ట్రస్ట్ స్థాపించి గత తొమ్మిది సంవత్సరాలుగా చేసిన వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. కాకినాడకు చెందిన ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, చిక్కాల దొరబాబు, డాల్ఫిన్ హోటల్ బద్దిరెడ్డి వెంకన్న, ప్రధానోపాధ్యాయులు బి. వెంకట శివప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ట్రస్ట్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. అడ్డాల సత్యనారాయణ, బద్దిరెడ్డి వెంకన్న, చిక్కాల దొరబాబులను ఘనంగా సన్మానించారు. బాదం బాలకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వారిచే కాకినాడలో నిర్మిస్తున్న కెమికల్ ల్యాబ్‌కు రూ.25,000 దయా ఫౌండేషన్ కాకినాడ వారికి రూ.3000 ఇటీవల అగ్నిప్రమాదం వలన కుట్టు మిషన్ తగలబడి బాధపడుతున్న కె. లోవరాజుకు రూ.3000 సాయం చేశారు. 300 మంది మహిళలకు చీరలు , 100 మంది పురుషులకు పంచె, తువాళ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇళ్ళ ఆదేశ్, శాకా శ్రీనివాస్, వెలుగుబంట్ల వెంకటరమణమూర్తి, సుంకర సత్యనారాయణ, ట్రస్ట్ డైరెక్టర్లు బివివిఎస్‌మూర్తి, బొండా సూర్యారావు, బి. రాజ్ కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర- దేవరపల్లి : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు దేవరపల్లి శాఖ గ్రంథాలయంలో 14వతేదీ నుండి ఈనెల 20వ తేదీ వరకు జరుగుతాయని దేవరపల్లి గ్రంథాలయ అధికారి కేవీపీ ప్రసాద్ తెలిపారు. 14వ తేదీన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం బాలల దినోత్సవం సందర్భంగా చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15వ తేదీన పుస్తక ప్రదర్శన పుస్తక పట్టణ ప్రాముఖ్యత చిత్రలేఖనం పోటీలు జరుగుతాయన్నారు. 16వ తేదీన వ్యాసరచన పోటీలు ,17వ తేదీన రచయితల సందేశం క్విజ్ పోటీలు,19వ తేదీన వ్యక్తిత్వ పోటీలు,20వ తేదీన గ్రంథాలయ వార్తలు ముగింప పోటీల్లో విజేతలకు బహుమతులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకటరావు, జెడ్పీటీసీ స్వర్ణలత, ఎంపీపీ దుర్గారావు, ఏఎంసీ చైర్మన్ జనార్ధన్ రావు, సర్పంచ్ కడిపి వీర కుమారి, వైస్ ఎంపీపీలు కే అరుణ, ఎన్ సుబ్బారావు, ఎంపీటీసీల కే శిరోమణి, రామలక్ష్మి, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు.

అగ్నిప్రమాదంతో రోడ్డునపడ్డ కుటుంబం

జనసేన ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కోరుకొండ/రాజానగరం : నియోజకవర్గంలోని కోటి గ్రామానికి చెందిన బర్ల వెంకటరావుకు చెందిన తాటాకు ఇంటికి శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారని దీంతో మంటలు వ్యాపించి సర్వం అగ్నికి ఆహుతి అయ్యాయని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ప్రమాదంలో సుమారు 15 వేల నగదు, బంగారు తాళిబొట్టు, టీవీ, విలువైన పత్రాలు అగ్నిపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్‌కు కోటి గ్రామానికి చెందిన జనసేన నాయకులు చదువు నాగేశ్వరరావు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి ఆదివారం చేరుకొని బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. ఐదు వేల రూపాయలు నగదు, నెల రోజులకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటి గ్రామానికి చెందిన జనసేన నాయకులు చదువు నాగు, చదువు ముక్తేశ్వరరావు, గణశాల ఏసు బాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ళు చూడలేక ప్రతి పక్షాల కన్నీళ్ళు

విశాలాంధ్ర - గండేపల్లి : నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 30 లక్షల 25 వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇస్తే, పేద ప్రజలు ఎక్కడ జగన్‌కు మరల పట్టం కడతారో అని, అంతటి మహత్తర కార్యాన్ని చూసి ఓర్వలేక, పేద ప్రజల మనోభావాలను అవమానిస్తూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని వైయస్ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ ఖండించారు. జగనన్న ఇళ్ళు-పేదల కన్నీళ్లు అని వాళ్లు చేస్తున్న కార్యక్రమం ఒక బూటకమని, జగనన్న ఇళ్ళు నిర్మాణం చూడలేక-ప్రతిపక్షాల కన్నీళ్లుగా అభివర్ణించారు. ప్రతిపక్షాల పాత్ర ప్రజాస్వామ్యంలో కీలకమైన పాత్ర అని ఆ పాత్ర బాధ్యతాయుతంగా పోషించాలే కానీ ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించేవిగా ఉండకూడదన్నారు. ఈ విషయం ప్రజలందరు గమనిస్తున్నారని మరల 2024లో జగన్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని అన్నారు.

వాడపల్లి వెంకటేశ్వరస్వామికి రూ.1,01,116 విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో వాడపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సికింద్రాబాద్ వాస్తవ్యులు పసుపులేటి సుజాత రూ.1,01,116 విరాళంగా సమర్పించారు. వీరిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారు చైర్మన్ ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది శ్రీ స్వామివారి చిత్రపటం ఇచ్చి అభినందించారు.

రాజకీయంలో యువ కెరటాలు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజకీయంగా కొత్త నీరు ఉరకలు వేస్తోంది సేవ, సహాయం లక్ష్యంగా ముందుకు దూసుకుపోతున్న యువనాయకులు నువ్వానేనా అన్నట్లు ప్రజా క్షేత్రంలో పోటీ పడి రాజకీయంగా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ముందడుగు వేస్తున్నారు. దీంతో కోనసీమ రాజకీయం వేడెక్కుతోంది. వివిధ రాజకీయ పక్షాలు తరుపున రంగంలోకి దిగేందుకు యువ నాయకులు ఉవ్విళ్లూరు తున్నారు. దీనిలో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ చిన్న కుమారుడు పినిపే శ్రీకాంత్, దివంగత లోకసభ స్పీకర్ జిఎంసీ బాలయోగి తనయుడు గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనయుడు తోట పృథ్వీరాజ్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ కుమారుడు పిల్లి సూర్య ప్రకాష్. (చినబాబు) పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కుమారుడు కొండేటి వికాస్, దివంగత మాజీ ఎమ్మెల్యే పులపర్తి నారాయణ మూర్తి, కుమారుడు పులపర్తి రవిబాబు, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, కుమారుడు రాపాక వెంకటరామ్, మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు కుమారుడు, గొల్లపల్లి శ్రీధర్‌లు నూతనంగా రాజకీయ రంగ అరంగ్రేటం చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. బాలయోగి కుమారుడు హరీశ్ మాధుర్ ఇప్పటికే 2019 ఎన్నికల్లో రంగ ప్రవేశం చేసి అమలాపురం పార్లమెంట్ స్థానం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. రానున్న ఎన్నికల్లో గెలుపు ధీమాతో మరోసారి పోటీకి కసరత్తు చేస్తున్నారు. స్వతహాగా డాక్టర్ అయిన మంత్రి విశ్వరూప్ చిన్న కుమారుడు పినిపే శ్రీకాంత్ కోనసీమ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారారు. డాక్టర్లా తనకు తెలిసిన వైద్యం చేస్తూ ఎంతోమందిని హైదరాబాద్ తీసుకువెళ్లి వైద్యం చేయించటం, అడిగిన వారికి లేదనకుండా సహాయం చేయటం, ఆపదలో వున్న వారి గురించి తెలుసుకుని వెళ్లి సాయమందించ టంతో యువతలో శ్రీకాంత్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో బలమైన యువ నాయకుడుగా వున్నారు. ఈయన్ని వైసీపీ తరుపున అమలాపురం ఎంపీ, లేదా పి గన్నవరం నుండి ఎన్నికల బరిలోకి దించే అవకాశాలు ఉన్నాయని వైసీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ తన యుడు పిల్లి సూర్యప్రకాష్(చినబాబు), రామచంద్రపురం ఎన్నికల బరిలో దిగుతారని ప్రచారం జరుగుతోంది. గడిచిన ఎన్నికల్లోనే ఆయన మండపేట నుండి పోటీకి దిగాల్సి వున్నా చివరి నిమిషంలో వాయిదా పడింది. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనయుడు తోట పృథ్వీరాజ్ ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయంటున్నారు. పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఒకవేళ ఎన్నికల బరిలో నుండి తప్పుకుంటే ఆయన కుమారుడు కొండేటి వికాస్ రంగంలోకి వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. తెలుగుదేశం నుండి దివంగత మాజీ ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి కుమారుడు పులపర్తి రవిబాబు చాలా గట్టిగా పట్టుబడుతున్నారు. పులపర్తి ఎమ్మెల్యేగా వున్నప్పుడు నియోజకవర్గ రాజకీయాల్ని నడిపిన అనుభవం ఉన్న రవిబాబు తెలుగుదేశం పార్టీకి బలమైన అభ్యర్థి కాగలదని భావిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరదేవి తన కుమారుడు దేవి ప్రకాష్‌ను రాజకీయ వారసునిగా జనసేన తరుపున పోటీకి దింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు కుమారుడు వెంకట్ రామ్ నియోజకవర్గ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. తండ్రి తరుపున నియోజకవర్గ రాజకీయాల్ని నడుపుతున్న వెంకట్ రామ్ రాజకీయ పరిణతి కోసం ప్రయత్నిస్తున్నారు. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు వారసుడిగా గొల్లపల్లి శ్రీధర్‌ని రాజకీయంగా నిలబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాలు చాలాకాలంగా జరుగుతున్నా అవి ముందడుగు పడటం లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వృద్ధుడైన గొల్లపల్లి రాజకీయ వ్యూహం ఏమిటన్నది తెలియాల్సి ఉంది. ఇలా పలువురు రాజకీయ నాయకుల వారసులు తెరంగ్రేటం చేయనుండటంతో రానున్న కాలంలో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.

మీసేవా ఓబీసీ లిస్టు నుండి శెట్టిబలిజ మిస్

దరఖాస్తుదారులకు తప్పని ఇక్కట్లు

విశాలాంధ్ర - కాట్రేనికోన : నిన్నమొన్నటి వరకు శెట్టిబలిజ కులాన్ని బీసీల జాబితాలోంచి తెలంగాణ ప్రభుత్వం తొలగిస్తే అక్కడివారు పోరాడి సాధించుకున్నారు. తాజాగా ఆంధ్రాలో మరో కుల వివాదం చోటుచేసుకుంది. శెట్టిబలిజ కులం మీద వివక్షో లేక మీ సేవ కేంద్రాలపై కక్ష సాధింపో తెలియదు గాని ఓ బీసీల జాబితా నుండి శెట్టిబలిజ కులాన్ని తొలగించారు. దీంతో ఆ వర్గాల వారు ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క గ్రామ, వార్డు సచివాలయాల్లో ఓబీసీల జాబితాలో శెట్టి బలిజ కులం ఉండగా కేవలం మీ సేవ కేంద్రాలలో మాత్రమే తొలగించడం పట్ల ఓబిసి దరఖాస్తుదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అన్నివేళల అందుబాటులో ఉండే మీసేవ కేంద్రాల్లో శెట్టిబలిజ కులాన్ని రెండు నెలలుగా తొలగించడంతో ఆ వర్గాల్లో తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. పలు ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ రావడంతో ఓబిసి సర్టిఫికెట్ల కొరకు సచివాలయాల వద్ద పడిగాపులు పడాల్సి వస్తోందని దరఖాస్తుదారులు వాపోతున్నారు. రెండు నెలలుగా మీ సేవ కేంద్రాల్లో ఓబీసీ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకుందామంటే ఆప్షన్ తీసివేశారని లేకుంటే సాంకేతిక లోపాన్ని సరి చేయడంలో సంబంధితశాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. మీసేవ ఓబీసీ అప్లికేషన్లో ఏ నుండి జెడ్ వరకు అక్షర వరుస క్రమంలో దాదాపు 150 బీసీ కులాలు ఉండగా అందులో శెట్టి బలిజ కులం ఒక్కటే లేకపోవడం సమస్యలకు దారితీస్తోంది. కేవలం మీ సేవ కేంద్రాల్లో మాత్రమే ఓబీసీ సర్టిఫికెట్ కొరకు శెట్టి బలిజ కులం చెందినవారికి దరఖాస్తు చేసుకునే సౌకర్యం తొలగించడం పట్ల ఆ వర్గాలు జాతీయ బీసీ కమీషన్ కు ఫిర్యాదు చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సమస్య వివాదమై ఢిల్లీకి చేరనుంది.ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు కోరుతున్నారు.

కీర్తిశేషులు ప్రసాదుల గురుమూర్తికి నివాళి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా కళాకారుడు, సీనియర్ సిటిజన్ ప్రజా సంక్షేమ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు ప్రసాదుల గురుమూర్తి 5వ వర్ధంతి సభ రాజమండ్రి ఆర్యాపురంలోని దేఖేర్ భవనంలో సీనియర్ సిటి జెన్ అధ్యక్షులు అశోక్ కుమార్ జైన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళపు శివ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గురుమూర్తి తనకు తండ్రి సమానులని ఆయన ప్రజా నాట్యమండలి కళాకారుడుగా క్రమశిక్షణతో నడవడమే కాకుండా తమలాంటి వాళ్ళందరూ కో మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు. ప్రజా నాట్యమండలి సీనియర్ నాయకులు బొడ్డు బుల్లబ్బాయి మాట్లాడుతూ డాక్టర్ గరికపాటి రాజారావు ఆశయ సాధనలో కళా రంగానికి విశేష కృషి చేశారన్నారు. సీనియర్ సిటిజెన్ ప్రజా సంక్షేమ వేదిక నిర్మాణంలో విశేష కృషి చేసి డే కేర్ భవన్ రావడానికి కృషి చేశారని కొనియాడారు. అశోక్ కుమార్ జైన్ మాట్లాడుతూ గురు మూర్తి కళాకారుడుగా సీనియర్ సిటిజెన్ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులుగా పని చేశారన్నారు. ఈ సభలో జాంపేట కో ఆపరేటివ్ డైరెక్టర్స్ బోర రామచంద్రరావు, సేపెని రమణమ్మ, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు వి. శ్యామ్యూల్, డాక్టర్ సత్యనారాయణ మాట్లాడారు. తొలుత సీనియర్ సిటిజన్ ప్రధాన కార్యదర్శి మహంతి లక్ష్మణరావు సభను ప్రారంభించారు. తొలుత ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు ఎం. బ్రహ్మానందం, వి శ్యామ్యూల్, వీర్నాల కృష్ణ, ముప్పన కుమారస్వామి, దేశభక్తి అభ్యుదయ గేయాలు ఆలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాదల హరినాథ్ ప్రసాద్, భాస్కర్, నరేంద్రబాబు, కాసాని శంకర్రావు, జామశెట్టి అప్పాజీ, వానపల్లి సూర్యనారాయణ, సుంకర శ్రీను, రామరాజు, పేపర్ మిల్ నాయకులు ఏజీ రామారావు, ముప్పన వీరభద్రరావు, రామకృష్ణ, కాసాని శంకరరావు, ముదుర్తి రామకృష్ణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి నాయకుడు ముప్పన కుమారస్వామి, వందన సమర్పణ చేశారు.

నాడు స్థలాన్ని విక్రయించి నేడు దౌర్జన్యంగా తీసుకునే ప్రయత్నం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరం పాలెంలోని అనంత లక్ష్మి కుమారుడు అనంత నాగేశ్వర రావు తమకు స్థలాన్ని విక్రయించి నేడు దౌర్జన్యంగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని గెద్దాడ వీర్రాజు కుమారుడు వీరబాబు తెలిపారు. ఈ స్థలం విషయమై అధికారులను బాధ్యులు చేయడం తగదని, అధికారులు గ్రామంలోనే విచారణ నిర్వహించాలని కోరారు. 1994లో స్థలాన్ని కొనుగోలు చేసి తాము ఆ స్థలంలో పశువులకు పాక నిర్మించుకొని పశువులను కడుతున్నామని తెలిపారు. స్థలం విషయమై రాజకీయాలు చేయవద్దని గ్రామంలోనే పంచాయితీ నిర్వహించి సమస్యను పరిష్కరించాలని అధికారులన్నారు. ఇంటిని నిర్మించుకునేందుకు ఈ స్థలానికి రెవెన్యూ అధికారుల వద్ద నుండి 2010లో పొజిషన్ సర్టిఫికెట్ తీసుకున్నట్టు తెలిపారు.

విద్యా రంగంలో పెను మార్పులు

విశాలాంధ్ర - అనపర్తి : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విద్యా రంగంలో అనేక మార్పులకు సీఎం జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కాపవరంలో నాడు-నేడు ఫేజ్2లో భాగంగా రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించే 8 అదనపు తరగతి గదుల భవనానికి, మౌలిక సదుపాయానికి ఎమ్మెల్యే సత్తి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతానికి నేటికీ విద్య వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనపడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రొంగల పద్మావతి అప్పాజీ, విద్యా కమిటీ చైర్మన్ ఆచంట సతీష్, సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ, ఉప సర్పంచ్ పోసిన గోపాలకృష్ణ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకృష్ణ మృతికి బండారు దిగ్భ్రాంతి

విశాలాంధ్ర - రావులపాలెం : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, రావులపాలెం మాజీ ఎంపీటీసీ వాసంశెట్టి రామకృష్ణ మృతి పట్ల ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుండెపోటుతో రాజమండ్రి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు సత్యానందరావు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, పార్టీ నాయకులు చప్పిడి వరప్రసాద్, మేడపాటి కాసురెడ్డి, పడాల బులికొండారెడ్డి, సిద్దిరెడ్డి శ్రీనివాస్ తదితరులు రామకృష్ణ మృతికి సంతాపం ప్రకటించారు.

తోటపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి కాటం భాను అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని తోటపల్లి గిరిజన సబ్ ప్లాన్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఆదివారం నిర్వహించారు. ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బుగత శివ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్జి కాటం బాను మాట్లాడుతూ న్యాయ సేవా సంస్థ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని పేర్కొన్నారు. ప్రతి శనివారం మండల న్యాయ సేవా సంస్థ కోర్టులో ఫిర్యాదులు స్వీకరిస్తుందని, ఆ ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా తోటపల్లి గ్రామంలో ప్రజలు అనేక సమస్యలు జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటనగరం మాజీ సర్పంచ్ కోరాపు గంగరాజు, మాజీ ఎంపీటీసీ కోరాపు రాజారావు, కోర్టు సిబ్బంది శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లు

విశాలాంధ్ర - కిర్లంపూడి : జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లుగా మారాయని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పాఠంశెట్టి సూర్యచంద్ర అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కిర్లంపూడి మండల కమిటీ ఆధ్వర్యంలో జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా జగపతి నగరంలో లే అవుట్ వేసిన ఎల్లపునరసయ్య సత్రం భూమిని ఆదివారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. జగపతినగరం గ్రామంలో 20 సంవత్సరాలుగా కోర్టు పెండింగ్‌లో ఉన్న ఎల్లపు నరసయ్య సత్రం భూమిని వైసీపీ నాయకుల బాగు కోసం ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసి, పేదలకు డమ్మీ పట్టాలిచ్చారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దారి మార్గం లేక, అనువు గాని చోట ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. దీంతో ఆ స్థలాల్లోకి వెళ్ళలేక పేదలు కన్నీళ్లు పెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఉలిసి ఐయిరాజు, ఉపాధ్యక్షుడు గంధం ప్రభాకరరావు, ప్రోగ్రాంమింగ్ కమిటీ మెంబెర్ దేగల విజయ్, తామరాడ ఎంపిటిసి గోకేడ రాజా, కార్యదర్శులు కాలపురెడ్డి నాని, నూకల సాయి, కిర్లంపూడి గ్రామ జనసైనికులు నాగలబోయిన శివ, కందా బాబి, గండికోట కృష్ణ, మండల జన సైనికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జగనన్న కాలనీలు జనసేన పరిశీలన

విశాలాంధ్ర - అమలాపురం : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లు అనే కార్యక్రమంలో జగనన్న మోసం పై ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పి జగనన్న కాలనీలలోని లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించి తక్షణమే వారికి స్వాధీనం చెయ్యాలని, మౌలిక వసతులు కల్పించాలని ఆదివారం ఉప్పలగుప్తం మండలం సరిపల్లి గ్రామంలో జగన్న కాలనీని అమలాపురం జనసేన పార్టీ నాయకులు డిఎంఆర్ శేఖర్ నేతృత్వంలో, మండల నాయకులు ఆకుల సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో సందర్శించారు. అక్కడ మోకాలు లోతు నీరు, అస్తవ్యస్తమైన దారి చూసి నాయకులు సైతం నివ్వెరపోయారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల నాగసతీష్, ఉండ్రు భగవాన్ దాస్, సాకా రాంబాబు జనసైనికులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-చాగల్లు: మండలంలోని ఊనగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2000-2001 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల 21 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సభను ఆదివారం నిర్వహించారు. ఈ సభకు పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు టి రామానుజనం అధ్యక్షత వహించారు. ఈ సభకు 2000-2001 ప్రధానోపాధ్యాయులు కె.ఎన్. ఇందిరాదేవి, జిఎస్ఎన్ ఆచార్యులు, ఏఎన్వి రామ్మోహన్, ఎన్వి రమణ, ఏ సూర్యకుమారి, పాలేటి శ్రీనివాస్ విచ్చేసినారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. 2000-2001 బ్యాచ్ ఇద్దరు విద్యార్థులు లెక్చరర్స్ గా పనిచేయడాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు తమ గురువులను దృశ్యాలువతో జ్ఞాపికలతో గౌరవించారు. ఉపాధ్యాయులు చక్కని ప్రసంగాలు ఇచ్చినారు. విద్యార్థులు అందరికీ చక్కని విందు ఏర్పాటు చేశారు. విద్యార్థులు చక్కని సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలపాటి లక్ష్మి ప్రార్థనతో ప్రారంభమైన సమావేశం పి ఝాన్సీ వందన సమర్పణతో సభ ముగిసింది.

వద్దిపర్రులో వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : వద్దిపర్రు గ్రామ పంచాయతీ వద్ద ఏవిఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఆత్రేయపురం వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో కేకే ట్రస్ట్ హాస్పిటల్, రావులపాలెం నుండి డాక్టర్ గులాబ్ కాసిం ఖాన్ ఆయన సిబ్బంది వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమానికి ఏవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లం వర్ ప్రసాద్, గ్రామ సర్పంచ్ హరిబాబు హాజరయ్యారు. 80 మంది గ్రామస్తులు శిబిరాన్ని వినియోగించుకున్నారు. గ్రామస్తులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

శాంతి ఆశ్రమంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం శాంతి ఆశ్రమం శాంతి ఎయిడెడ్ హైస్కూల్ ఆవరణలో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక, కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న సందర్భంగా స్కూల్లో చదివిన రోజుల్లోనూ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆటపాటలతో స్కూల్ ఆవరణలో సందడి నెలకొంది. అనంతరం శాంతి ఆశ్రమం స్కూల్ విద్యార్థులు యూనిఫాం నిమిత్తం రూ.10,000లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగుల తాతబ్బాయి, బుడంకాయలు సురేష్, బర్ల లోవరాజు, కుళ్ల లోవేశ్వరరావు, కాకి రామకృష్ణ, శీరందాసు వీర రాఘవులు, కుమిలి శివ, గుబ్బల రామ లక్ష్మణ్, మైలపల్లి చంటి, ఆంద్రూస్, దాకారపు శ్రీను, లాలం అరుణ, మేడసాని దుర్గ, వక్కలంక పద్మ, సింహాద్రి దేవి, సారికి నాగమణి, కోన భవాని తదితరులు పాల్గొన్నారు.

వేగేశ్వరపురంలో టీడీపీ బాదుడే బాదుడు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : టీడీపీ నాయకులు బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ఆదివారం వేగేశ్వరపురంలో నిర్వహించారు. మాజీ మండల ఉపాధ్యక్షులు, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గం ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బారావు చౌదరి, కంటమణి రామకృష్ణ లకు ఆయన స్వాగతం పలికారు అనంతరం వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నుండి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను, జగన్ ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న జె టాక్స్ వివరించారు. గ్రామంలో తమ ప్రభుత్వం అధికారం లో వున్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే తప్ప మరే అభివృద్ధి కార్యక్రమం జరగలేదని తెలుగుదేశం అభిమానులపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని కోర్టు అనుమతితో ఇచ్చిన స్థలాల్లో సైతం ఇల్లు కట్టుకోకుండా వైకాపా నాయకులు అడ్డుపడుతున్నారని మహిళలు విమర్శించారు. వేగేశ్వరపురంలోని టిడిపి వీరాభిమాని వెంపా నాగేశ్వరరావు , గ్రామ అధ్యక్షులు బొరుసు వెంకటేశ్వరరావు , బీసీ ఎస్టీ ఎస్సీ వర్గాలకు చెందిన అభిమానులు, తాళ్ళపూడి టీడీపీ నాయకులు, బయ్యే వెంకట్రావు, కొప్పాక జవహర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులుగా సావిత్రి, దేవి

విశాలాంధ్ర - పెద్దాపురం : ఏపీ అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా పుప్పాల సావిత్రి, దాడి బేబీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక వరహాలయ పేటలో ఆదివారం సంఘం కార్యవర్గం ఎన్నిక సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి చంద్రావతి మాట్లాడుతూ అంగనవాడిల హక్కుల సాధనకు నూతన కమిటీ పోరాడాలన్నారు. అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనాలు అమలయ్యే వరకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గం ఏకగ్రీవం కాగా అధ్యక్ష, కార్యదర్శులుగా సావిత్రి, దేవి, గౌరవ అధ్యక్షులుగా సిఐటియు నాయకులు డి. క్రాంతి కుమార్, ఉమామహేశ్వరి, ట్రిప్పు సొసైటీ కన్వీనర్‌గా సుజాత ఎన్నికయ్యారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర - కలిదిండి : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ పేద, మధ్యతరగతి వర్గాల జీవితా లకు ఆర్థిక భరోసాను ముఖ్య మంత్రి జగనన్న అందిస్తున్నారని ఆయన పట్ల ప్రజాభిమానం స్పష్టంగా కనిపిస్తుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని పడమటిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో ఆయన అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమాన్ని పరుగులెత్తిస్తున్న జగనన్న,అభివృద్ధిపైనా దృష్టి నిలిపి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు రూపురేఖలు మార్చడమే కాకుండా ప్రతి సచివాలయ పరిధిలో కార్పొరేట్ తరహా ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొర్రా. సత్యవతి, ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరక్టర్ నంబూరి. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర - భీమడోలు : భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరు పోస్టింగ్ చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఆదివారం సిపిఎం ప్రతినిధి బృందం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సర్వే చేసింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు లింగరాజు మాట్లాడుతూ అవసరమైన మందులు లేక,డాక్టర్ల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిల్డింగ్ లు కట్టడం మీద ఉన్న శ్రద్ధ ఆసుపత్రిలో డాక్టర్లు,మందులు,పరికరాలు, సౌకర్యాలపై ఉండాలని వారు హితవు పలికారు.ఆసుపత్రిలో సుగర్ టెస్ట్ లు చేసే కిట్లు లేక సుగర్ పరీక్షలు చేయడం లేదని, కళ్లద్దాలు గత రెండు నెలలుగా సరఫరా ఆగిపోయిందన్నారు. బి.పి, సుగర్, గుండె జబ్బులకు మందుల కొరత వేధిస్తోందన్నారు.అన్ని సేవలు ప్రైవేటుపరం చేసిన ఫలితంగా వారికి సకాలంలో ప్రభుత్వం డబ్బులు చెల్లించడం లేదని,దానితో ప్రవేటు సేవలన్నీ ఆగిపోతున్నాయన్నారు.తక్షణమే అన్ని రకాల మందులు సరఫరా చేయాలని,డాక్టర్ పోస్టు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సర్వేలో సిపిఎం నేతలు వై. సాల్మన్ రాజు,కట్టా భాస్కరరావు, ఎం.పానకాలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలు జనసేన పరిశీలన

విశాలాంధ్ర-భీమడోలు: జగనన్న ఇళ్ల కాలనీలు ప్రజలందరికీ కన్నీళ్లు తెప్పిస్తున్నాయని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు విమర్శించారు. జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండల అంబరుపేట గ్రామ పంచాయతీ పరిధిలోజగనన్న కాలనీల పేరిట పేదలకు జరిగిన మోసాన్ని ,అక్రమాలను పరిశీలించి లబ్ధిదారులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ సుమారు 6 ఎకరాలలో అంబరుపెట, కురెళ్ళగూడెం, వద్దపట్ల 3 గ్రామాల ప్రజలకు 235 లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలు అందచేశారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ స్థలాలు గ్రావెల్ క్వారీలలో ఇవ్వడం వలన ఈ కాలనీలో లబ్ధిదారుల ఇళ్లు కట్టడానికి సుమారు రూ. 50వేల నుండి 1 లక్ష వరకు ఖర్చుపెట్టి స్థలాన్ని పూడ్చుకోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థలాల చెరువులను తలపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు అంబటి మాధవి ,భీమడోలు మండల నాయకులు పత్తి మదన్,తాటిమళ్ల రామ్మూర్తి,తెల్లం శివశంకర్ పునునూరి సురేంద్ర, నిమ్మకాయల గణ, దౌవులూరి సునీల్ పాశం సురేంద్ర శరత్ గోలిమే, శ్రీహరి, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

తణుకులో : జగనన్న ఇళ్లు పేదలందరికి కన్నీళ్లు తెప్పిస్తున్నాయని జనసేన పార్టీ తణుకు నియోజకవర్గం ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు విమర్శించారు. నియోజకవర్గంలోని జగనన్న కాలనీ లలో జగన్ ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విడివాడ రామచంద్రరావు మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించిన చోట కనీస మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, విద్యుత్ వంటివి ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇసుక, సిమెంట్, కంకర, ఐరన్ వంటివి రవాణాకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తణుకు మండలం అధ్యక్షులు చిక్కాలవేణు, ఇరగవరం మండల అధ్యక్షులు ఆకేటి కాశీ తదితరులు ఉన్నారు.

ఉంగుటూరులో : ఉంగుటూరు మండలం పందిరెడ్డిగూడెం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు అంటూ నిరసన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జిజ ధర్మరాజు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలకు శ్మశాన భూమిని కేటాయించారన్నారు. దీని వల్ల లబ్ధిదారులు ఇల్లు నిర్మించు కోవడానికి వెనుకంజ వేస్తున్నారని, పేదల పట్ల పక్షపాతం చూపిస్తున్న ప్రభుత్వాన్ని దుయబట్టారు. జనసేన వీర మహిళలు అంబటి మాధవి గారు, ఉంగుటూరు మండల నాయకులు సూరత్తు అయ్యప్ప ఇల్లిందుల సురేష్, గౌతు రాజేష్ , గోపాలపురం గ్రామ అధ్యక్షులు జి. వెంకటేష్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలలో రహదారులు నిర్మించండి

విశాలాంధ్ర - దేవరపల్లి : జగనన్న కాలనీలలో రహదారులు నిర్మించాలని జనసేన గోపాలపురం నియోజకవర్గ నాయకులు డి. సువర్ణ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరపల్లి మండలం కృష్ణం పాలెం దోమంతన గూడెం గ్రామాల్లో జనసేన పార్టీ నాయకులు జగనన్న కాలనీలో ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ ఇక్కడ కేటాయించిన స్థలాల్లో వర్షం వస్తే ముంపు బారిన పడుతుందన్నారు. కనీసం రోడ్లు కూడా లేవని చెప్తున్నారన్నారు. ఇల్లు కట్టుకోవడానికి ఇక్కడ

ఏమాత్రం నివాసయోగ్యంగా లేవన్నారు. స్థలాలు కేటాయించి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ రహదారి సౌకర్యం లేదని విమర్శించారు.

తక్షణమే మౌలిక సదు పాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి దుర్గాప్రసాద్ నాయుడు, దేవరపల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కాటన్ గణేష్, జనసేన పార్టీ నాయకులు సప్పటి శివ నాగ ప్రసాద్, పి ప్రసాద్, పి నాని, జీకే నాని, కే సత్తిబాబు, నరసింహ, నాయకులు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

కిరాణా వర్తక సంఘం వన సమారాధన

విశాలాంధ్ర - గణపవరం: ది గణపవరం బువ్వనపల్లి సరిపల్లె కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక సమారాధన కార్యక్రమం ఆదివారం గణపవరం ఇందిరమ్మ కాలనీలో జరిగినది .ఈ కార్యక్రమంలో వర్తకులు ,గుమస్తాలు పాల్గొన్నారు. వీరితోపాటు పాత్రికేయులను కూడా ఆహ్వానించి సన్మానించారు. వర్తక సంఘంలో విశేషమైనటువంటి సేవలు చేసిన వారిని గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. మాల్యాద్రి యాదవ్ ,సెక్రటరీ శేగు సుబ్రహ్మణ్యం, కోశాధికారి జువ్వల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఉప్పల కాశి, ఇందుగల మురళి, కార్తీక వన సమారాధన చైర్మన్ మిరియాల వెంకట సుబ్బారావు, రమణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల వనభోజనాలు

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు భద్రకాళి మందిరం ఆలయంలో ఆదివారం చేనేత కార్మికుల ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు వైభవంగా నిర్వహించారు. తొలుత చేనేత కార్మికులు ఉసిరి చెట్టుకి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం కార్తీక వనభోజన కార్యక్రమాల్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంఘం గౌరవ సలహాదారుడు దొంతంశెట్టి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, బండారు నాగరాజు, ఏ ఎంసీ మాజీ చైర్మన్ కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, మాజీ దేవస్థానం చైర్మన్ దూసనపూడి లక్ష్మీనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆటల పాటలతో కార్తీక వనభోజనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

క్షత్రియ వన సమారాధనలో ప్రభుత్వ చీఫ్ విప్

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు పట్టణం క్షత్రియ సంక్షేమ పరిషత్ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన కార్తీక వన సమారాధన మహోత్సవంలో నర్సాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. పలువురు వైసిపి ముఖ్య నేతలతో పాటు క్షత్రియ సంక్షేమ పరిషత్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్య సంఘం వన సమారాధన

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్తీక వన సమారాధన లో భాగంగా కార్తీక మాసం విశిష్టత తెలుపుతూ ఉసిరి చెట్టుకి పూజా రమ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు ముత్తన పెద్ది హరికృష్ణ పంతులు ఆధ్వర్యంలో రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. మతంశెట్టి కిషోర్ కుమార్ గీత, చిట్లూరు సూర్యనారాయణ సుమ, మద్దుల వాసు మహాలక్ష్మి దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం 700 మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్య సంఘం మండల అధ్యక్షులు కొనకళ్ళ వెంకన్న, సాధు చెన్నారావు ,చిత్త పూడి పవన్ కుమార్, కక్కురాల చక్రి, కోరుకొండ రామకృష్ణ, రేపాక సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నివాస యోగ్యం కాని జగనన్న ఇళ్ల స్థలాలు

విశాలాంధ్ర - సీతానగరం : పేద ప్రజలకు నివాస యోగ్యం కానివే జగనన్న ఇళ్ల స్థలాలు అని రాజానగరం నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జి మేడ గురుదత్త ప్రసాద్ అన్నారు. మండలంలో ఆదివారం గురుదత్త ప్రసాద్ జనసేన నాయకులు, జన సైనికులతో కలిపి సీతానగరం మండలంలో వంగలపూడి, సింగవరం చినకొండేపూడి, నాగంపల్లి కూన వరం, రఘుదేవపురం గ్రామాల పేద ప్రజలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గురుదత్త ప్రసాద్ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల స్థలాల కేటాయింపులో పేద ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎక్కడ కూడా నివాస యోగ్యం కాని ఇళ్ల స్థలాలు కేటాయించి పేద ప్రజల కన్నీలకు కారణం అయ్యారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ శంకర్, కో కన్వీనర్ కత్తి సత్యనారాయణ, వి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతికై సత్యసాయి ప్రపంచ వ్యాప్త అఖండ నామ సంకీర్తన

విశాలాంధ్ర - రావులపాలెం : విశ్వశాంతికై భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ప్రపంచ వ్యాప్త అఖండ నామ సంకీర్తన శనివారం సాయంత్రం స్థానిక సత్యసాయి అష్టాదళ సేవా పుష్పం (సేవా కేంద్రం)లో ప్రారంభమైంది. ప్రముఖ వైద్యులు డాక్టర్ కర్రి బలరామిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి అఖండ నామ సంకీర్తన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సత్యసాయి సేవాకేంద్రం చైర్మన్ కొవ్వూరి వివేకానందరెడ్డి మాట్లాడుతూ శనివారం సాయంత్రం 6 గంటల నుండి ఆదివారం సాయంత్రం 6-00గంటల వరకు విశ్వశాంతికై ప్రపంచ వ్యాప్తంగా అఖండ నామ సంకీర్తన (24 గంటల భజన) జరుగుతుందన్నారు. ఈ నెల 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సమస్తలోక కల్యాణార్ధం ఆదివారం ఉదయం సహస్ర సాయి గాయిత్రి హెూమ యజ్ఞం, బ్రహ్మశ్రీ ఈమని సత్తిబాబుశర్మ బ్రహ్మత్వంలో నిర్వహించారు.సాయంత్రం 6 గంటలకు ప్రపంచవ్యాప్తంగా ఒకే సమయానికి మహా మంగళహారతితో నామ సంకీర్తన ముగియనుంది. అనంతరం కార్తీక సమారాధన బాబా వారి దివ్య ప్రసాదం పంపిణీకి జరుగుతుందని వివేకానంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యం పర్వత వర్ధనరావు, కొవ్వూరి సత్యం, యన్వియస్ రెడ్డి, నడింపల్లి రామకృష్ణంరాజు, ఒంటెద్దు బంగారయ్య, మేడపాటి విజయభాస్కర్ రెడ్డి, కొవ్వూరి బ్రహ్మరెడ్డి, పెరవలి వెంకటేశ్వరరావు, చింతలపూడి రామభద్రరావు, కొవ్వూరి విజయ్ అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సంఘం కార్తీకవన సమారాధన

విశాలాంధ్ర - కిర్లంపూడి : కిర్లంపూడి మండలం శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల చెంత ఉన్న, జగ్గంపేట నియోజకవర్గం బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు ఎస్ఎస్ రామ్ కుమార్ స్వగృహంలో నిర్వహించిన ఈ కార్తీక వన సమారాధన కార్యక్రమానికి మండలంలోని పలు బ్రాహ్మణ కుటుంబాలు పాల్గొన్నాయి. తొలుత పాఠశాల ఆవరణలో ఉన్న పాఠశాల స్థలదాత కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ రాంకుమార్, బాదంపూడి సూర్యనారాయణమూర్తి, తదితరులు మాట్లాడుతూ కొక్కొండ రామశాస్త్రరావు పంతులు అప్పట్లో పాఠశాలకు 11 ఎకరాల భూమిని దానం చేయడమే కాకుండా ఎంతోమంది పేద విద్యార్థులకు ఫీజులు కట్టి చదివించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని లలిత సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు మామిళ్లపల్లి సత్యనారాయణ, జగ్గంపేట నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం నాయకులు భూపాలపట్నం ప్రసాద్, తోపాటు ఓలేటి రాజు, డాక్టర్ ఎం తిరువెంగళాచార్యులు, దాతారం నాగ శేషగిరిరావు, సముద్రం రామారావు, వర్ఝుల రమణ, ఆరాధ్యుల వెంకన్న బాబు,హనుమంతవజ్ఝుల చలమేశ్వర శర్మ, బ్యాంకు రాంబాబు, నీలయ శాస్త్రి, పంచాగ్ని శుభాకర్ రావు, ఎల్ఐసి ప్రసాద్, మండలంలోని పలు బ్రాహ్మణ కుటుంబాలు పాల్గొన్నాయి.

విప్లవ గేయాల గాత్రం మూగబోయింది

ప్రజా కళాకారులు అడ్డాడ నాగేశ్వరరావు కన్నుమూత

విశాలాంధ్ర - చల్లపల్లి :విప్లవ గేయాల గాత్రం మూగబోయింది.ప్రజా కళాకారులు, ప్రజా నాట్యమండలి నాయకులు, భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు,విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు అడ్డాడ దుర్గా నాగేశ్వరరావు(80) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురై వక్కలగడ్డలోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేసినఆయన రచయితగా, కళాకారునిగా కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, ప్రజా నాట్యమండలి నాయకుడిగా విశేష గుర్తింపు పొందారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో క్రియాశీలకంగా పనిచేసి తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసేవారు. కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ప్రతి ఉద్యమంలోనూ ముందుండి నడిచేవారు. సాంఘిక నాటకాలకు దర్శకత్వం వహించి స్వయంగా నటించారు. పౌరాణిక నాటకాల ఆర్గనైజర్ గా, మేకప్ మెన్ గా ఎంతో ఖ్యాతిని ఆర్జించారు. ప్రజానాట్యమండలి ద్వారా ఎందరో శిష్యు లను సమాజానికి అందించారు. వక్కలగడ్డ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపనకు అడ్డాడ నాగేశ్వరరావు తండ్రి అడ్డాడ కోటేశ్వరరావు క్రియాశీలక భూమికను పోషించారు. తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ఆయన అదే పందాను కొనసాగించారు. తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా, ప్రజానాట్యమండలి నాయకుడిగా తనదైన ముద్ర వేసుకున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘ నేతగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం,ప్రతిష్టా మహోత్సవాలు, ఆలయ అభివృద్ధిలో ముఖ్య భూమిక వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు అనేక ప్రాయోజిత నాటకాలను రూపొందించి గ్రామాల్లో ప్రదర్శించారు.

ప్రజా నాట్యమండలి అధ్యక్షులు అడ్డాడ దుర్గా నాగేశ్వరరావు భౌతిక కాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు పోతరాజు నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, సీపీఐ నేతలు రావి బాబూరావు, మల్లుపెద్ది బోసు, పాలడుగు రత్నబాబులు నాగేశ్వరరావు భౌతిక కాయంపై ప్రజనాట్య మండలి, సీపీ ఐ జెండాలను కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. మల్లుపెద్ది లెనిన్, అల్లూరి బాబూరావు, పూసపాటి బ్రహ్మానందరావు, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, కేసనకుర్తి శరత్ బాబు, కాపూరి పరమేశ్వరరావు, విశ్రాంత ఈఓఆర్డీ దాసి సీతారామరాజు, వీఆర్వో ఓగిరాల నాగమల్లేశ్వరరావు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌కు బెజవాడ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ క్రీడాకారులు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : డిసెంబర్ 11 నుంచి 22 వరకు బెంగుళూరులో నిర్వహించనున్న జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌కు బెజవాడ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ క్రీడాకారులు ఎంపికైనట్లు బెజవాడ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ క్రీడాకారులు ప్రధాన కార్యదర్శి బచ్చు మురళీకృష్ణ తెలిపారు.

అక్టోబరు 27 నుంచి 31 వరకు విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడం ద్వారా జాతీయస్థాయి పోటీలకు ఎంపికయారన్నారు. బచ్చు వరుణ్ కృష్ణ (డౌన్ హిల్ సీనియర్ విభాగం), జి.ప్రణవరెడ్డి (స్పీడ్ సబ్ జూనియర్స్ విభాగం), కె శాన్వి రఫియా (స్పీడ్ 9-11 విభాగం), ఎన్ .నిహారిక (స్పీడ్ ఇన్ లైన్ 9 -11 విభాగం, బి.జతిన్ (స్పీడ్ ఇన్ లైన్ 7-9 విభాగం), సిహెచ్.అభిరామ్ (రోలర్ ఫ్రీ స్టైల్ విభాగం) , డి.సమర్ కుమార్ (రోలర్ స్కూటర్ విభాగం), శివ సాయి (రోలర్ స్కూటర్ విభాగం) ఎంపికయ్యారని తెలిపారు.

ఎంపికయిన క్రీడాకారులను కోచ్‌లు ఎమ్.దిలీప్, బచ్చు వరుణ్‌కృష్ణలను జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ డి.దుర్గాప్రసాద్, అధ్యక్షులు జె.దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసరెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి బచ్చు మురళీకృష్ణ క్రీడాకారులను అభినందించి జాతీయస్థాయిలో మంచి మెడల్స్ సాధించి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

15 నుంచి రాష్ట్రస్థాయి ఆట్యాపాట్యా పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్రప్రదేశ్ ఆట్యాపాట్యా అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల ఆట్యా పాట్యా చాంపియన్‌షిప్‌ను ఈ నెల 15, 16 తేదీలలో విజయవాడ రైల్వేస్టేడియం వేదికగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆట్యాపాట్యా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంభాదుర్గాప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 25 నుంచి 28 వరకు హర్యానాలో జరుగనున్న 28వ జాతీయస్థాయి పోటీలలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఇతర వివరాల కోసం అబ్జర్వర్ భూధోటి శివరామ్(9393575526)ను సంప్రదించాలన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీర్పుపై పునఃసమీక్షించాలి

విశాలాంధ్ర-విజయవాడ : ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు చెల్లుబాటు అవుతాయంటూ సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యులు ఇచ్చిన తీర్పుపై 11 మందితో ఉన్న రాజ్యాంగ ధర్మాసనం మాత్రమే విచారణ చేయవలసి ఉందని వెంటనే పునః సమీక్షించి తీర్పు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డిమాండు చేశారు.

ఆదివారం నగరానికి విచ్చేసిన ఆయనకు విమానాశ్రయంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గా నరేష్ స్వాగం పలికారు. నగరానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అగ్ర కులాల్లోని పేదలకు ఆర్థిక పరమైన స్కీములు పెట్టి అభివృద్ధి చేయాలి తప్ప విద్య,ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.రిజర్వేషన్లు పేదరిక నిర్మూలన పథకం కాదని,ఆర్థిక అభివృద్ధి పథకం అంతకంటే కాదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి కులానికి తమతమ జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, అధికార పదవులలో వాటా ఇవ్వాలని కోరారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగ మౌలిక సూత్రాలకే విరుద్ధమని ఇది రాజ్యాంగ పరంగా చెల్లుబాటు కాదని పేర్కొన్నారు.

15% జనాభా ఉండి 80% పదవులు పొందుతున్న ఓ.సి.లకు రిజర్వేషన్లు అవసరమా అని ప్రశ్నించారు. దేశ సంపదలో 90% అగ్రకులాలదే. విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెట్టడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు ఫుల్ బెంచ్ విచారణ చేయాలన్నారు.దానికోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువరు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పెడనలో ఉద్రిక్తత : జర్నలిస్టులపై మహిళల దౌర్జన్యం

విశాలాంధ్ర- పెడన : కొంతమంది మహిళలు పాత్రికేయులతో దౌర్జన్యానికి దిగిన ఘటన ఆదివారం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెడన నియోజకవర్గ జనసేన నాయకుడు యడ్లపల్లి రామ్ సుధీర్ ఆదివారం పెడన మున్సిపల్ కార్యాలయం ఎదురుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పాత్రికేయల సమావేశంఏర్పాటు చేసినట్లు పెడన పాత్రికేయులకు సమాచారం అందించారు. ఈ సమాచారం అందుకున్న పాత్రికేయులు ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో పాత్రికేయుల సమావేశం జరిగే ప్రాంతానికి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్నటువంటి కొంతమంది మహిళలు ఈ ప్రాంతానికి ఆటోలలో వచ్చి పాత్రికేయులతో దౌర్జన్యానికి దిగారు. మీడియా ప్రతినిధులు మహిళలతో మేము మీడియా కవరేజ్ కి వచ్చామని చెబుతున్నా వినకుండా పాత్రికేయులపై విరుచుకుపడి జై జగన్ జై జగన్ అంటూ నినాదాలు చేశారు. మీ సమస్య ఏమిటి మీరు ఎవరిని ప్రశ్నిస్తున్నారు అని మీడియా ప్రతినిధులు అనగా ఆ విషయాన్ని పక్కన పెట్టి ఇష్టం వచ్చినట్లు నానా దుర్భాషలాడారు. దీంతో సహనం కోల్పోయిన పాత్రికేయులు పెడన పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సై రవిచంద్ర కుమార్‌కు ఆ మహిళలపై ఫిర్యాదు చేశారు.

వన సమారాధనలతో సందడిగా గ్రామాలు

విశాలాంధ్ర-కూచిపూడి :మొవ్వ మండలంలో పలు గ్రామాలు ఆదివారం కార్తీక వన సమారాధనలతో సందడిగా మారాయి. ఒకవైపు పెద్దల పూజలు, మరొకవైపు పిల్లల ఆటపాటలతో ఆనంద వాతావరణం నెలకొంది. కూచిపూడిలో పెడసనగల్లు రోడ్డులోని భృగు మహర్షి వనంలో శ్రీ పద్మావతి సమేత భావన ఋషి పద్మశాలీయ బహూత్తమ సంఘం పర్యవేక్షణలో 27వ కార్తీక వన సమారాధనవేడుకలు అంబరాన్ని తాకాయి. ఈ సందర్భంగా కార్యవర్గ సంఘాన్ని కూడా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి నేత కొండవీటి అమరబాలేశ్వరావు, సిపిఐ మండల కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావుల పర్యవేక్షణలో జరిగిన ఎన్నికలలో కాటూరి శ్రీకాంత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, కార్యదర్శిగా ఆకురాతి సాంబశివరావు, ఉపాధ్యక్షునిగాతుమ్మా శివ నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా తుమ్మలచెర్ల శేషు కుమార్, కోశాధికారిగా మునగాల వెంకట దుర్గారావు లో ఎన్నికయ్యారు, సభ్యులుగా చెరుకు రాజు, చెరుకు సుబ్బారావు, చెరుకు బాలసుబ్రహ్మణ్యంలు ఎన్నికయ్యారు.ఇదిలా ఉండగా మొవ్వ మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మొవ్వ రోడ్డులోని సీతామహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో కార్తీక వన సమారాధన నిర్వహించారు. మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొమరవోలు రాము, మూర్తి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గం లోని పలు గ్రామాల నుంచి ఆ సామాజిక వర్గీయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆటలు, దంపతుల పూజలతో ఆ ప్రాంతం హుషారుగా మారింది. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.